కారు ఢీకొని కార్మికురాలికి గాయాలు

వర్ధన్నపేట, అక్టోబర్ 22: విధుల్లో ఉన్న పారిశుధ్య కార్మికురాలిని కారు ఢీకొట్టడంతో గాయపడిన ఘటన మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగింది. వర్ధన్నపేట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్న గారె కొమురమ్మ(50) మంగళవారం ఉదయం రహదారి పక్కన శుభ్రం చేస్తున్నది. ఈ క్రమంలోనే ఖమ్మం నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారు ఆమెను ఢీకొట్టింది. కొమురమ్మకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం దవాఖానకు తరలించారు.

తల్లీకూతుళ్ల అదృశ్యం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 22: తల్లీకూతుళ్లు అదృశ్యమైన ఘటన మాదన్నపేటలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మాదన్నపేటకు చెందిన గనిపాక సదానందం–సంధ్యారాణి దంపతులు ఈ నెల 2న గొడవ పడ్డారు. దీంతో సంధ్యారాణి తన చిన్న కూతురును వెంట తీసుకొని అదేరోజు వెళ్లిపోయింది. ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం సాయంత్రం సదానందం ఫిర్యాదు చేసినట్లు నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి తెలిపారు.

తల్వార్‌తో హోంగార్డు హల్‌చల్

గిర్మాజీపేట, అక్టోబర్ 22: కాశీబుగ్గ పెరుగు అడ్డా వద్ద తల్వార్‌తో మంగళవారం రాత్రి హోంగార్డు హల్‌చల్ చేసిన ఘటన సోషల్‌మీడియాలో వైరలైంది. కాగా, ఇంతెజార్‌గంజ్ పోలీసులు సదరు హోంగార్డును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

చోరీకి గురైన మోటరు అప్పగింత

ఎల్‌బీనగర్‌లోని దళిత శ్మశాన వాటికలో ఈ నెల 13న విద్యుత్ మోటర్ చోరీకి గురైంది. శ్మశాన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జన్ను స్కైలాబ్ ఫిర్యాదు మేరకు ఇంతెజార్‌గంజ్ పోలీసులు విచారణ చేపట్టి నిందితుడి నుంచి రికవరీ చేసి మంగళవారం అప్పగించారని స్కైలాబ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. గతేడాది కూడా శ్మశాన వాటికలోని మోటర్ చోరీకి గురైందని, మళ్లీ పునరావృతమైనట్లు స్కైలాబ్ చెప్పారు.

టఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా సతీశ్‌యాదవ్

ఖానాపురం, అక్టోబర్ 22: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టఫ్) జిల్లా ఉపాధ్యక్షుడిగా మంగళవారిపేటకు చెందిన సతీశ్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనన్న, మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త గ్రహణలకు నా క్లయింటు శ్రీమతి **కాగితపు గీతాదేవి, తండ్రి : కీ॥శే॥ గట్టెపల్లి సదానందం** (భర్త : కాగితపు రమేష్ బాబు), ఇ.నెం. 2-11-8, శంకరచానల్, విద్యానగరపురి, హనుమకొండ జిల్లా గారు తెలియజేయునది ఏమనగా ! నా క్లయింట్ ఆస్తి పంపకం కోసం కోర్టులో పార్టిషన్ దావా Vide No. O.S.No.228/2019 ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి హనుమకొండ దిగువ హుజా షెడ్యూల్ ఆస్తిపై పంపకం కొరకు తండ్రి : గట్టెపల్లి సదానందం మరియు సోదరులు గట్టెపల్లి కమలాకర్, గట్టెపల్లి వినయ్‌కుమార్ మరియు గట్టెపల్లి వెంకలక్ష్మి, గట్టెపల్లి భాగ్యలక్ష్మి పై దావా వేసినారు. మరియు దావా పెండింగ్‌లో తండ్రి : గట్టెపల్లి సదానందం చనిపోగా ఆయన వారసులుగా ఆయన భార్య జమునను వారసురాలుగా దావాలో తెప్పించుటకు పిటీషన్ పెండింగ్‌లో ఉంది మరియు నా క్లయింట్ సోదరులు తమ తల్లితో కుమ్మక్కై వారసత్వ ఆస్తిని తల్లి పేరు మీద రెజిస్ట్రేషన్ చేసి నాలా ప్రొగ్రెడింగ్ పొందినారు అని తెలుపుతూ దావా ఆస్తిని శ్రీ మట్టిదే అంజయ్య, తండ్రి : కీ॥శే॥ మట్టిదే బలస్వామి, మాచర్ల నివాసితో రిజిస్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ డాక్యుమెంట్ సృష్టించినారు. మరియు కింద చూపబడిన ఆస్తికి అతనితో కుమ్మక్కై అన్యక్రాంతము చేయుటకు ప్రయత్నిస్తున్నారు. నా క్లయింట్ యొక్క తల్లి గట్టెపల్లి జమునకు గాని మరియు పైన తెలిపిన సోదరులకు గాని ఆస్తిపై ఎటువంటి సంపూర్ణ హక్కులు లేవు మరియు నా క్లయింటికి నాలుగవ వంతు వారసత్వం వాటా కలిగియున్నది మరియు దావా పెండింగ్‌లో ఉండగా మోసపూరితంగా కుమ్మక్కై డాక్యుమెంట్ సృష్టించి శ్రీ మట్టిదే అంజయ్య ద్వారా అన్యక్రాంత ప్రయత్నం చేయచున్నారు. కావున ఎవరైనా పై తెలిపిన వ్యక్తులతో క్రయవిక్రయాలు జరుపరాదు. ఒకవేళ జరిపిన అవి చెల్లుబాటు కావు మరియు నా క్లయింట్ చెప్పిన దావాలో తీసుకున్న చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారు. **షెడ్యూల్ ఆస్తి వివరములు :** సర్వే నెం.293/సిలో భూమి 3.11 గుంటలు, మరియు సర్వే నెం.292/సిలో 0.16 గుంటలు మొత్తం 3.27 (మూడు ఎకరాల ఇరవై ఏడు గుంటలు) భీమారం గ్రామము, హనుమకొండ మండలము, హనుమకొండ జిల్లా. ॥క్లయింట్ అడ్రెసు చిరునామా॥
తేది : 19-10-2024

నం/- జి. మురళీక్రిష్ణారావు
అడ్వకేట్
ఇ.నెం. 2-5-256, హనుమకొండ. సెల్ : 9989041339

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **GOPALAPU VENKATESHWAR RAO** (New Name), previously called **GOPALAPU VENKATESHWARLU** (Old Name), and R/o H.No. 1-84, Gunturpally, Sangem Mandal, Warangal Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మందుల కోసం క్యూకట్టిన అటెండెంట్లు

రెండు గంటలు నిలిచిన ఫార్మసీ సేవలు

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 22: ఎంజీఎం ఆస్పత్రిలోని అత్యవసర విభాగంలో రెండు గంటలపాటు ఫార్మసీ సేవలు నిలిచిపోయాయి. ఎంజీఎం వైద్యాధికారులు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లు అందించడం లేదంటూ మంగళవారం ఫార్మసిస్టులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు తమకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరేందుకు కలెక్టరేట్‌కు వెళ్లారు. దీంతో అత్యవసర విభాగంలో సేవలు నిలిచిపోయాయి. ఫార్మసీ సేవలు నిలిచిపోవడంతో రోగులు, అటెండెంట్లు ఇబ్బంది పడ్డారు. అత్యవసర విభాగంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని రోగి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎంజీఎం వైద్యాధికారులు తెలిపారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

- యువత విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దు
- ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తే సమాచారం ఇవ్వాలి
- జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్

సమావేశంలో మాట్లాడుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్

నర్సంపేటరూరల్, అక్టోబర్ 22: యువత మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దని జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నెహ్రూ యువకేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై మంగళవారం పట్టణంలోని కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత, విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయన్నారు. క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలిచేసుకోవద్దని, ఒక్కసారి అలవాటు పడితే వ్యసనంగా మారుతుందన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నా, అమ్మినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, హెల్ప్‌లైన్ నంబర్ 1933కి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో నార్కోటిక్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేశ్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్, సైక్రియాసిస్టు భరత్‌కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సోమయ్య, రాంబాబు, అన్వేశ్ పాల్గొన్నారు.

'రైతులను దగా చేస్తున్న సీఎం రేవంత్'

అమ్మ రాజేశ్

చెన్నారావుపేట, అక్టోబర్ 22: గత పదేళ్లు రైతుబంధు పథకంలో పెట్టుబడి సాయం అందించి రైతులను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడితే.. ప్రస్తుత సీఎం రేవంత్‌డ్డి రైతు భరోసా పేరుతో మోసం చేస్తున్నారని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అమ్మ రాజేశ్ విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చేందుకు రైతులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు మోసం చేస్తున్నదని ధ్వజమెత్తారు. రైతు భరోసా పథకంతో రైతులకు రూ. 15 వేలు ఇస్తామని చెప్పి దాటవేయడం సరికాదన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని ఎద్దేవా చేశారు.

'రామ్మోహన్‌రావుపై ఆరోపణలు తగదు'

పర్వతగిరి, అక్టోబర్ 22: కాంగ్రెస్ పార్టీకి చెందిన కల్లెడ గ్రామంలోని కొందరు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావుపై బురద జల్లేవిధంగా ఆరోపణలు చేయడం తగదని గ్రామస్తులు అన్నారు. మంగళవారం కల్లెడలో వారు మాట్లాడుతూ కెనాల్ కాల్వ నీరు వెళ్లేందుకు పైపులైన్ వేసి, రైతుల సౌకర్యార్థం ముంజాల కుంట గ్రామానికి వెళ్లేందుకు 50 ఫీట్ల దారిని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన రామ్మోహన్‌రావుపై కాంగ్రెస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. ఆరోపణలు చేస్తున్న వారు బుధవారం ఉదయం కల్లెడలోని అంబేద్కర్ సెంటర్ వద్దకు బహిరంగ చర్చకు రావాలని వారు సవాల్ విసిరారు. సమావేశంలో స్థానికులు దొమ్మటి సమ్మయ్య, చిరుత విజయ్, దాసరి లచ్చయ్య, ఆరొండ వెంకటయ్య, నక్క కొమురయ్య, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

7 కిలోల గంజాయి పట్టివేత

గంజాయిని చూపుతున్న పోలీసులు

ఖానాపురం, అక్టోబర్ 22: అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పట్టుకున్నట్లు దుగ్గొండి సీఐ సాయిరమణ తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. భద్రాది కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారాయిగూడేనికి చెందిన అస్కా నాగేశ్వర్ రావు, నుప కృష్ణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి ఎండు గంజాయిని వరంగల్ రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న వరంగల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఎస్సై రఘుపతి తన సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం బుధరావుపేటలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారి వద్ద రూ. 1,94,000 విలువైన 7.760 కిలోల ఎండు గంజాయి లభించింది. గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పంట నష్టాన్ని తేల్చేందుకే శాంపిల్స్ సేకరణ

పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఖానాపురం, అక్టోబర్ 22: ధర్మారావుపేట యశోద గోల్డ్ సీడ్స్ కంపెనీ విత్తనాల్లోని బెరుకులతో పంట ఎంతశాతం నష్టపోయిందో గుర్తించామని, అంచనా వేసేందుకే శాంపిల్స్ సేకరించినట్లు వరి జన్యు శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, సేద్య విభాగపు ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త డాక్టర్ నాగభూషణం అన్నారు. గ్రామంలో కల్తీ సీడ్స్‌తో నష్టపోయిన రైతుల పంటలను మంగళవారం వ్యవసాయాధికారులతో కలిసి శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. యశోద గోల్డ్ సీడ్స్‌లో బెరుకుల కారణంగానే పంటనష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని వారు అన్నారు. పంట చేనులో ర్యాండమ్‌గా నాలుగు చోట్ల నుంచి బెరుకుల శాంపిల్స్ సేకరించామన్నారు. పంటనష్టం శాతాన్ని అంచనా వేసి త్వరలోనే వ్యవసాయధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. రైతులు ఆధీకృత అనుమతులు ఉన్న విత్తన దుకాణాల్లోనే సీడ్స్ కొనుగోలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, నర్సంపేట ఏడీఏ దామోదర్‌రెడ్డి, ఏవో శ్రీనివాస్, ఏఈవో అంకూస్, రైతులు సంతోష్, రవి, మోహన్‌రావు పాల్గొన్నారు.

రైలు నుంచి కిందపడి ఒకరి మృతి

ఖిలావరంగల్, అక్టోబర్ 22: రైలు నుంచి కిందపడి ఒకరు మృతి చెందిన ఘటన మంగళవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ జీ సుదర్శన్ కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా పెద్దకల్వలకు చెందిన కల్వల వెంకటేశ్(33) ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణం చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వరంగల్ రైల్వేస్టేషన్‌లోని 3, 4 ప్లాట్‌ఫాంల మధ్య పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎంజీఎం మార్చురీలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

గవిచర్ల రోడ్డులో దారిదోపిడీ

ఖిలావరంగల్, అక్టోబర్ 22: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గవిచర్ల ఎక్స్‌రోడ్డులో ఆటోపై దారి దోపిడీ జరిగిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మిల్స్‌కాలనీ సీఐ జే వెంకటరత్నం కథనం ప్రకారం.. ఎనుమాముల సమీపంలోని సుందరయ్య నగర్‌కు చెందిన మామిడి రమేశ్(32) ర్యాపిడో ద్వారా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నెల 21న అర్ధరాత్రి ర్యాపిడో కాల్ రావడంతో పికప్ చేసుకునేందుకు మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్తున్నాడు. ఈ క్రమంలో గవిచర్ల ఎక్స్‌రోడ్డులో ముగ్గురు వ్యక్తులు ఆటోను ఆపి డ్రైవర్‌పై దాడి చేసి రూ. 1500 నగదు, స్మార్ట్‌ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పటాకుల దుకాణాలపై నిఘా : సీఐ

గిర్మాజీపేట, అక్టోబర్ 22: నగరంలో పటాకుల దుకాణాలపై నిఘా పెట్టామని, ఎవరైనా అనుమతి లేకుండా షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. పటాకులు నిల్వ చేసే కేంద్రాల నిర్వాహకులు, విక్రయాలు చేసే వారు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. దుకాణాల వద్ద ఇసుకలతో నింపిన డ్రమ్ములు, నీళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం నగరంలోని పలు పటాకుల దుకాణాలను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ఇంతెజార్‌గంజ్ పోలీసులు సందర్శించి లైసెన్స్‌లను పరిశీలించారు.

నేడు హైదరాబాద్‌లో నృత్య ప్రదర్శన

వరంగల్‌లో ప్రేరణ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాకారులు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 22: వరంగల్‌లోని నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఓరుగల్లు పేరిణి నృత్య కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వరంగల్ నాట్య కళాకారులు 'ప్రేరణ' నృత్యరూపకాని ప్రదర్శన నిర్వహించనున్నారు. పేరిణి నాట్యంలో నృత్య రూపకం తొలిసారిగా ప్రదర్శించనున్నారు. డాక్టర్ కళాకృష్ణ రూపకల్పన చేసిన పేరిణి లాస్యాన్ని రూపకకల్పన చేశారు. దీన్ని విస్తృత నాట్యంగా రూపొందించిన సంపూర్ణత్వాన్ని ప్రేరణ రూపకంగా ప్రముఖ నాట్య గురువు గజ్జెల రంజిత్‌కుమార్, చాతరాజు నవ్యజ దంపతులు మొట్టమొదటి నృత్య రూపకంగా ప్రదర్శించనున్నారు. ఈ నృత్యరూపకంలో వరంగల్ నుంచి 70 మంది కళాకారులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం నృత్యశాఖ అధనతి వనజా ఉదయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రేరణ పుస్తకాన్ని వరంగల్‌లో కళాకారులు ఆవిష్కరించారు.

పత్తిసాగును పరిశీలించిన శాస్త్రవేత్తలు

పత్తి సాగును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

వరంగల్‌చౌరస్తా/గీసుగొండ, అక్టోబర్ 22: పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్యవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర పత్తి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల బృందం పత్తి సాగును మంగళవారం పరిశీలించింది. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో నాగ్‌పూర్ శాస్త్రవేత్తలు డాక్టర్ శరవన్, డాక్టర్ హోంరాజ బృందం అధిక సాంద్రత పత్తి సాగు విధానంపై వర్ధన్నపేట, పర్వతగిరి, గీసుకొండ, దామెర మండలాల పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ పంట కాలపరిమితి తక్కువగా ఉంటుందని, యాసంగిలో ఇతర పంటలు సాగు చేసుకునే వీలు కలుగుతుందన్నారు. ప్రస్తుతం పంట కాయదశలో ఉందన్నారు. పంట రక్షణ చర్యలపై సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజు వివరించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

కూరగాయల పంట పరిశీలన

ఖిలావరంగల్: ఖిలావరంగల్‌లో కూరగాయల పంటలను మామునూరులోని కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజు మంగళవారం సందర్శించారు. బీరకాయ పంటలో కాయకుళ్లు ఉధృతిని గమనించారు. తెగులు ఆశించిన కాయలు పసుపు రంగులోకి మారి రాలిపోతాయని చూసించారు. నివారణకు ట్రైకోడెర్మ, సూడోమోనేస్ జీవ శిలీంధ్రాలు మూడు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే, మొక్కలు చచ్చిపోతే అదే ద్రావణాన్ని వేర్ల వద్ద పోయాలన్నారు.

'నాగుర్లపల్లిని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు'

సంధ్యారాణికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 22: నర్సంపేట మున్సిపాలిటీలో నాగుర్లపల్లిని విలీనం చేయొద్దని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బుర్రి సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణికి అందజేశారు. నాగుర్లపల్లి పూర్తిగా వ్యవసాయ ఆధారిత గ్రామమని, విలీనం చేస్తే వ్యవసాయ కూలీలు చాలా మంది పడతారన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు తనుగుల రాంచంద్రు, గొర్రె రాములు, తనుగుల దేవరాజ్, జిలుకర యాకయ్య, గొర్రె యాకూబ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సేవలను మెరుగుపర్చాలి

నర్సంపేట మున్సిపాలిటీలో సేవలను మెరుగుపర్చాలని వినియోగదారుల మండలి నర్సంపేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తండా సారంగపాణి, తేరాల యుగేందర్ కోరారు. ఈ మేరకు మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వారు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణికి అందజేశారు. పట్టణంలో అనేక చోట్ల చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని, చెత్తాచెదారంతో డ్రైనేజీలు నిండిపోయాయని తెలిపారు. గ్యాస్ పైపులైన్‌తో రోడ్లు గుంతలమయంగా మారాయని, సరైన యాజమాన్యం లేకపోవడం వల్ల మార్కెట్ యార్డులు అస్తవ్యస్తంగా మారినట్లు చెప్పారు.

సౌత్‌జోన్ వర్సిటీ పోటీలకు సీకేఎం క్రీడాకారులు

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 2: కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగిన యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో దేశాయిపేట సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిదర్‌రావు మంగళవారం తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ పోటీల్లో విజేతలుగా నిలిచి వెండి పతకాలు సాధించారని చెప్పారు. డిసెంబర్‌లో జరగనున్న సౌత్ జోన్ యూనివర్సిటీల క్రీడా పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. కేయూలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో కళాశాలకు చెందిన జి.అనిల్, ఏ పాండు, జె.శశాంక్, సీహెచ్ శ్రీనాథ్, ఎస్.విక్రమ్, హ్యాండ్ బాల్ విభాగంలో ఎం.కార్తీక్, కె.శ్రీరామ్, ఎస్.విజయ్, పి.నవీన్, ఈ ప్రభాస్, జి.కిషన్, జీ బన్నీ, జి.రాజశేఖర్, శ్రీసాయికుమార్, ఎం.ప్రణయ్, ఫుట్‌బాల్ విభాగంలో జి.రాజ్‌కుమార్ ఎంపికైట్లు వివరించారు. కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు రమేశ్, చంద్రమోహన్, వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

చెన్నారావుపేట, అక్టోబర్ 22: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ నాయకుడు బాలాజీ రావు డిమాండ్ చేశారు. ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేస్తామని, నవంబర్ 5న కలెక్టరేట్ల ఎదుట జిల్లాస్థాయి మహాధర్నా, నవంబర్ 28న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద రాష్ట్రస్థాయి మహా ధర్నా ఉంటుందని పేర్కొన్నారు.

'రామ్మోహన్‌రావుపై ఆరోపణలు తగదు'

పర్వతగిరి, అక్టోబర్ 22: కాంగ్రెస్ పార్టీకి చెందిన కల్లెడ గ్రామంలోని కొందరు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావుపై బురద జల్లేవిధంగా ఆరోపణలు చేయడం తగదని గ్రామస్తులు అన్నారు. మంగళవారం కల్లెడలో వారు మాట్లాడుతూ కెనాల్ కాల్వ నీరు వెళ్లేందుకు పైపులైన్ వేసి, రైతుల సౌకర్యార్థం ముంజాల కుంట గ్రామానికి వెళ్లేందుకు 50 ఫీట్ల దారిని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన రామ్మోహన్‌రావుపై కాంగ్రెస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. ఆరోపణలు చేస్తున్న వారు బుధవారం ఉదయం కల్లెడలోని అంబేద్కర్ సెంటర్ వద్దకు బహిరంగ చర్చకు రావాలని వారు సవాల్ విసిరారు. సమావేశంలో స్థానికులు దొమ్మటి సమ్మయ్య, చిరుత విజయ్, దాసరి లచ్చయ్య, ఆరొండ వెంకటయ్య, నక్క కొమురయ్య, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

రైలు నుంచి కిందపడి ఒకరి మృతి

ఖిలావరంగల్, అక్టోబర్ 22: రైలు నుంచి కిందపడి ఒకరు మృతి చెందిన ఘటన మంగళవారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ జీ సుదర్శన్ కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా పెద్దకల్వలకు చెందిన కల్వల వెంకటేశ్(33) ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణం చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వరంగల్ రైల్వేస్టేషన్‌లోని 3, 4 ప్లాట్‌ఫాంల మధ్య పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎంజీఎం మార్చురీలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

గవిచర్ల రోడ్డులో దారిదోపిడీ

ఖిలావరంగల్, అక్టోబర్ 22: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గవిచర్ల ఎక్స్‌రోడ్డులో ఆటోపై దారి దోపిడీ జరిగిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మిల్స్‌కాలనీ సీఐ జే వెంకటరత్నం కథనం ప్రకారం.. ఎనుమాముల సమీపంలోని సుందరయ్య నగర్‌కు చెందిన మామిడి రమేశ